

# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక



బుధవారం 13-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 41 రూ॥ 6.00





# అమాంతం పెరిగిన రేవంత్ రేంజ్!



- మోడీ సీఎం గా వున్నపుడు యుపిఏ సహకరించిన తీరు గుర్తు చేశారు.
- గుజరాత్ మోడల్ కోసం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అడిగినన్ని నిధులిచ్చారు.




- ఆ విషయం గుర్తు చేసి కాంగ్రెస్ సీఎం గా తన బాధ్యత నిర్వర్తించారు.



- నిధులు ఇవ్వమని కేంద్రాన్ని కోరడం వేరు.
- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాతం చూపించ లేదు అని గుర్తు చేయడం గొప్ప విషయం.
- అలా ప్రధాని మోడీని ప్రశ్నించిన సీఎం ఎవరూ లేరు.
- ఆ క్రెడిట్ కూడా సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది.
- కేరళ గెలుపుతో సీఎం రేవంత్ కు పార్టీలో పెరిగిన ప్రాధాన్యత.
- తెలంగాణ అభివృద్ధి కోసం వేదిక సాక్షిగా ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.
- సమయం చూసి రాజకీయం చేయడంలో సీఎం రేవంత్ దిట్ట.
- ఢిల్లీకి వెళ్లి మోకారిల్లడం కాదు, తెలంగాణ గడ్డ మీద ప్రశ్నించిన ఘనత సీఎం రేవంత్ కే దక్కింది.
- పరిపాలన పరంగా కలిసి సాగుతాం.. వివక్ష చూపిస్తే నిలదీస్తాం అని చెప్పకనే సీఎం రేవంత్ చెప్పారు.
- తన బాధ్యతను సగర్వంగా నిర్వర్తించారు.
- తెలంగాణ కోసం ఎవరినైనా ఎదిరిస్తానని నిరూపించారు.
- అటు పార్టీపై పట్టు సాధించారు.
- కాంగ్రెస్ పార్టీ పెద్దలు కూడా ఆలోచించుకునేలా చేశారు.
- తనపై కాంగ్రెస్ నాయకులు ఎవరూ పిర్యాదులు చేసినా అధిష్టానం నమ్మకుండా సంకేతం పంపారు.
- ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అనే వాస్తవం చేసి చూపించారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

సమాజంలో అన్ని వర్గాలలో వున్నట్లు రాజకీయాల్లో కూడా అదృష్టవంతులు, దురదృష్టవంతులు వుంటారు. కొంత మంది జీవితాంతం రాజకీయాలు చేసినా అవకాశాలు కలిసిరావు. అవకాశాలు వచ్చినట్లే వచ్చినా చేజారిపోతుంటాయి. అవకాశాలు ముందు వరకు వచ్చి వెనక్కి వెళ్లిపోతుంటాయి. అలా ప్రతిసారి ఏదో రకమైన ఇబ్బంది ఎదురై జీవితాంతం పదవులు పొందని వాళ్లు అనేక మంది వున్నారు. కాని కొంత మందికి అవకాశాలు వరసుగా వస్తుంటాయి. అడపా దడపా చిన్న చిన్న సమస్యలు ఎదరైనా మళ్లీ వెంటనే మంచి అవకాశాలు కలిసి వస్తుంటాయి. తక్కువ సమయంలో ఎక్కువ అవకాశాలు పొందుతుంటారు. ఎక్కువ పదవులు పొందుతుంటారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటినుంచి ఒక్కొమెటు ఎక్కుతూ ప్రజల్ని మెప్పిస్తూ నాయకుడైన వారు అతి కొద్ది మంది మాత్రమే వుంటారు. అలాంటి నాయకుల్లో సిఎం. రేవంత్ రెడ్డి ఒకరు. ఎవరి ప్రోత్సాహం లేకుండా, ఎవరి అండా దండా లేకుండా తన సూక్ష్మబుద్ధితో రాజకీయాలు చేసి ఎదిగిన ఇంకా అతి కొద్ది మంది మాత్రమే వుంటారు. దేశ వ్యాప్తంగా చూసినా, చరిత్ర మొత్తం తిరగేసినా అలాంటి వారు ఇంకా అతికొద్ది మంది మాత్రమే వుంటారు. వాళ్లందరినీ వేళ్ల మీద లెక్కబెట్టేలా వుంటారు. అలాంటి వారిలో కూడా సిఎం. రేవంత్‌రెడ్డి ఒకరు. ఈ తరంలో ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి, రేవంత్‌రెడ్డి వరకు అలా ఎదిగి చరిత్ర సృష్టిస్తుంటారు. అలా చరిత్ర సృష్టించిన సిఎం. రేవంత్ రెడ్డి కష్టం, అదృష్టం రెండూ కలిసి పైకి వచ్చారు. ఎంతో కష్టపడి ఎదిగారు. అడుగడుగునా ఎదురైన సవాళ్లను ఎదరించి పైకొచ్చారు. ఆత్మస్థైర్యం నింపుకొని పైకొచ్చారు. జీవితంలో ఒక్కసారి ఓటమి ఎదురైనా మళ్లీ ఆరు నెలల్లో దానిని గెలుపుగా మార్చుకొని నిలబడ్డారు. తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌లో అప్పటికే ఎంతో మంది సిఎం. కావాలన్న కలలు కంటున్న వారిని త్రోసిరాజని రేవంత్‌రెడ్డి సిఎం. అయ్యారు. అంటే అందులో ఆయన పడిన కష్టం ఎంతో మాటల్లో చెప్పలేనిది. రేవంత్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచే అవకాశాలు స్వాగతిస్తూ వచ్చాయి. ఆయనను ఉన్నత స్థానం చేరుకునేలా చేశాయి. సహజంగా గత రెండు దశాబ్ధాల క్రితం నుంచి రాజకీయాలు చేస్తున్నవారిలో ఎవరూ స్వతంత్రంగా ఎదిగిన వారు పెద్దగా లేరు. కాని ఈ గత ఇరవై ఏళ్ల క్రితం నుంచి కూడా స్వతంత్రంగా ఎదిగిన ఏకైక నాయకుడిగా సిఎం. రేవంత్‌రెడ్డినే చెప్పొచ్చు. జడ్పీటీసి సభ్యుడు అంటే సగం ఎమ్మెల్యేతో సమానం. అలాంటి పదవి ఏదో ఒక పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచినా ఒక్కొసారి గెలవడం కష్టం. అందులోనూ బలమైన పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇండిపెండెంటుగా గెలవడం అనేది అసాద్యం. కాని సిఎం. రేవంత్‌రెడ్డి నిలిచి గెలిచారు. గెలిచి నాయకుడయ్యారు. తన నయకత్వ ప్రస్తానానికి పునాది వేశారు. తన అప్రతిహత విజయాలకు బాటలు వేసుకున్నారు. ఆ వెంటనే ఇండిపెండెంటుగా శాసన మండలి సభ్యుడయ్యారు. అప్పటి రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. ఏ పార్టీ అండ లేకుండా ఎమ్మెల్సీ కావడం అనేది అంత సులువైన పని కాదు. అసాద్యాన్ని సుసాధ్యం చేయడం జడ్పీటీసి నుంచే మొదలు పెట్టారు. తర్వాత ఎమ్మెల్సీగా గెలుపొందారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలలో ఎంతో మంది రాజకీయాలు అక్కడే ఆగిపోయాయి. కాని అక్కడ కూడా రేవంత్‌రెడ్డి రాజకీయం ఆగిపోలేదు. అలసిపోలేదు. మరింత ముందుకు దూకుడుగా వెళ్లింది. తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకుడుగా వున్న సిఎం. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినప్పుడు అందరూ చెరువులో నీటి చుక్క. సముద్రంలో తుమ్మర అనుకున్నారు. కాని ఆ సముద్రాన్ని ఒడిసిపట్టే నాయకుడు రేవంత్ రెడ్డి అవుతారని ఎవరూ అనుకోలేదు. అలా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర శాఖ అద్యక్షుడైన రేవంత్ రెడ్డి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ధీరుడయ్యారు. పదేళ్లుగా అధికారం కోసం ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి బలమయ్యాడు. తనను అద్యక్షుడి చేసినందుకు పార్టీని అదికారంలోకి తీసుకొచ్చిన తనపై వుంచిన నమ్మకాన్ని నిజం చేశారు. ఒక రకంగా కాంగ్రెస్ పార్టీకి జీవం పోశారు. తెలంగాణ ఇచ్చినా అన్యాయమైపోయామన్న భాద నుంచి కాంగ్రెస్‌ను బైట పడేశారు. దక్షిణాది ఎప్పుడూ కాంగ్రెస్‌కు అండగా వుంటుందన్న చరిత్రను మరోసారి నిజం చేశారు. అలా సిఎం. అయిన రేవంత్‌రెడ్డి తన ఇమేజ్‌ను పెంచుకుంటూ, కాంగ్రెస్ పార్టీ విస్తరణలో కూడా పాలు పంచుకుంటున్నాడు. విజయాలు అందిస్తున్నాడు. తాజాగా దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. అందులో కేరళ ఎన్నికల బాద్యతలను కాంగ్రెస్ అధిష్టానం సిఎం. రేవంత్ రెడ్డి మీద పెట్టింది. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుకోసం అనుసరించిన వ్యూహాలను అడుగడునా అమలు చేసి, కేరళలో కాంగ్రెస్ గెలుపుకు సిఎం. రేవంత్‌రెడ్డి ఇతోదిక కృషి చేశారు. కేరళలో కాంగ్రెస్‌ను ఒక రకంగా అదికారంలోకి తెచ్చారు. తనపై పార్టీ వుంచిన నమ్మకాన్ని మరోసారి నిజం చేసుకున్నారు. దక్షిణాదిలో మరో రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేశారు. అయితే కేరళ ఎన్నికల ప్రచారంలో సిఎం. రేవంత్ కీలక భూమిక పోషించారు. 140 నియోజకవర్గాలలో సిఎం. రేవంత్‌రెడ్డి 70 నియోజకవర్గాలకు పైగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికలకు సరిగ్గా కొద్ది రోజులు మందు ఓవారం రోజుల పాటు విసృత ప్రచార పర్యటనలు చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించారు. పెద్దఎత్తున రోడ్ షోలు చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను గుర్తు చేశారు. రైతు రుణమాఫీ గురించి చెప్పారు. రైతు భరోసా ఇస్తున్నామన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు, బోనస్ ఇచ్చే విషయాన్ని వెల్లడించి కేరళ ప్రజలను ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ వైపు జనం తిరిగేలా చేశారు. అలా ఆయన ప్రచారం చేసిన అన్ని నియోజక వర్గాలలో కాంగ్రెస్ గెలిచింది. సిఎం. రేవంత్ ప్రచారం నూటి నూరు శాతం సక్సెస్ అయ్యింది. ఆయన ఎక్కడెక్కడైతే ప్రచారం చేయలేదో అక్కడ ఎల్డీఎఫ్ గెలిచింది. రేవంత్‌రెడ్డి ప్రచారం చేసిన అన్ని ప్రాంతాలలోనూ కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. పైగా కాంగ్రెస్ చరిత్రలోనే ఇంత పెద్ద విజయం కేరళలో సొంతం చేసుకోలేదు. ఇలా పార్టీలో ఆయన ఇమేజ్ అమాంతం పెరిగింది. ఇక ఆయన ఈ మధ్యలోనే సాదించిన రెండో విజయం మరో అధ్భుతం. తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓ సభలో ప్రదాని మోడీ, సిఎం. రేవంత్ రెడ్డి ఇద్దరూ మాట్లాడారు .ఆ సమయంలో తెలంగాణ ప్రగతి కోసం కేంద్రం మరింతగా నిధులు ఇవ్వాలని సిఎం. రేవంత్‌రెడ్డి కోరారు. అయితే ఇందులో ఓ తిరకాసు పెట్టారు. గతంలో ప్రధాని మోడీ , గుజరాత్ సిఎంగా వున్న సమయంలో అప్పటి కాంగ్రెస్ ప్రదాని మన్మోహన్ సింగ్ ఇతోదిక నిధులు ఇవ్వడం జరిగింది. గుజరాత్ మోడల్ అభివృద్ధికి మన్మోహన్ సింగ్ సహకరించడం జరిగింది. పార్టీలకు అతీతంగా ఫెడరల్ స్పూర్తితో గుజరాత్ మోడల్ కోసం అడిగినన్ని నిధులు మన్మోహన్ సింగ్ బేషజాలు లేకుండా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహా మోడల్ తెలంగాణ కోసం ప్రధాని మోడీ అవసరమైనన్ని నిధులు ఇవ్వాలని కోరారు. ఓ వైపు నిధులను అభ్యర్థిస్తూనే మరో వైపు గతంలో తాము సహకరించినట్లు మీరు సహకరించాలని ఏకంగా ప్రధాని మోడీకే, సిఎం. రేవంత్ గతం గుర్తు చేశారు. ఫెడరల్ స్పూర్తిని మరోసారి గుర్తు తెచ్చుకునేలా చేశారు. దాంతో ప్రధాని మోడీకి ఏం చెప్పాలో అర్థం కాని విషమ స్థితిలోకి నెట్టేశారు. సిఎం. రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యం ప్రధాని మోడీ పసిగట్టేశారు. రాష్ట్ర అభివృద్ధి కాంక్ష వున్న రేవంత్ రెడ్డి లాంటి నాయకులు రాజకీయాల్లో వుండాలన్నట్లు స్పందించారు. మాతో కలసి సాగండి. గుజరాత్‌కు ఇచ్చిన దానికంటే ఎక్కువ నిధులిస్తానని ప్రధాని మోడీ చెప్పేలా చేశారు. అలా సొంత గడ్డ మీద నుంచి ప్రధాని మోడీని ఇరుకున పెట్టిన సిఎం ఒక్క రెవంత్ రెడ్డి తప్ప మరొకరు లేరు. ముఖస్తుతి లేకుండా, రాష్ట్రం కోసం నిదులను కోరిన ఏకైక నాయకుడు సిఎం. రేవంత్‌రెడ్డి. దాంతో ఆయన ఇమేజ్ ఒక్కసారిగా మరింత పెరిగింది. అటు పార్టీలోనూ రేవంత్‌కు తిరగులేదు. ఇటు పాలనా పరంగా కేంద్రం నుంచి ప్రశంసలందుకున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



బుధవారం 13-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 41 రూ॥ 6.00


22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి® నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ

**కట్టా శివ సుబ్రహ్మణ్యం**

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ

**కట్టా రాఘవేందర్ రావ్**

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



బుధవారం 13-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 41 రూ॥ 6.00




# ఖర్చులు తగ్గింపు

## మోదీ నుంచే మొదలవ్వాలి!



డెస్క్, నేటిధాత్రి:
మంచో చెడో... ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా దీనిపై పైనుంచి కింది వరకు చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అదేంటంటే... ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు తగ్గించాలి.. ఇంధన వినియోగాన్ని తగ్గించి వాహనాలను పరిమితంగా వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే అసలు ప్రశ్న ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ముందుగా ప్రభుత్వ ఖర్చుల జాబితాను సమీక్షించి తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రధాని నుంచి ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే ప్రారంభమైతే మంచిది. ముఖ్యంగా రాజకీయ నాయకుల నుంచే తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం నుంచి బయటపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముందుగా రాజకీయ నాయకుల జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేల కోట్ల రూపాయల జీతభత్యాలు, విమాన ఖర్చులు, విలాసవంతమైన కార్లు, కాన్వాయ్‌లపై వెచ్చిస్తున్న వ్యయాలను తగ్గించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50 శాతం

12లో




## మోదీ ఉపయోగించే విమానం అమ్మేయాలి



- అప్పుడే ఖర్చులు తగ్గించుకోవడం సాధ్యం
- స్వామి అవిముక్తేశ్వరానంద సంచలన వ్యాఖ్యలు

లక్నో, నేటిధాత్రి:
పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని పొదుపు సూచనలు చేసిన

12లో



- రెండు వారాల్లోగా మూసేయాలంటూ ఆదేశాలు
- విజయ్ సోషల్ మీడియాకు పెరుగుతున్న ఆదరణ

# తమిళ సీఎం విజయ్ సంచలన నిర్ణయం

బడులు, గుడులు, బస్టాండ్ల వద్ద వైన్ షాపుల ఎత్తివేత

చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్టాండ్లకు 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులను మూసివేస్తూ నిర్ణయం

12లో




- పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టీఏ నిర్ణయం
- సీబీఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

# నీట్ పరీక్ష రద్దు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేశారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్షా సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది.

విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ పేర్కొంది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు కూడా చెల్లించనక్కర్లేదని స్పష్టం చేసింది. పరీక్ష తేదీలు ఖరారైన తర్వాత కొత్త అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని వెల్లడించింది.

ఇక ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోందని ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగానికి సంబంధించిన సుమారు 120 ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీస్ పేపర్‌ను గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ పరీక్షకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సికార్ ప్రాంతంలో వాట్సాప్ ద్వారా చక్కర్లు కొట్టినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం నీట్ అసలు ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో చాలా వరకు సరిపోవడం గమనార్హం. కొన్ని ప్రశ్నల జవాబుల క్రమం కూడా అచ్చం ఒకే విధంగా ఉండటంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.

దర్యాప్తులో ఈ ప్రాక్టీస్ పేపర్ కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా తేలింది. ఆ విద్యార్థి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ అందించినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం అది పీజీ హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వరకు చేరినట్లు వెల్లడించారు. ఈ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని అధికారులు తెలిపారు. దీనిని విద్యార్థులకు రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించినట్లు, కొందరి నుంచి ముందుగానే రూ.30 వేలకుపైగా వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం





- సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లతో వీడియో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. కొనుగోళ్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు.

మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల సమయంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న సీఎం, గన్ని సంచులు, హమాలీలు, లారీల కొరత లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఒప్పందం ప్రకారం సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు హెచ్చరించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చూడాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు ప్రభుత్వం

04లో

# 13 మందిని అరెస్ట్

## ప్రశ్నాపత్రాన్ని రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయం

జైపూర్, నేటిధాత్రి:
రాజస్థాన్‌లోని సికార్‌లో వెలుగుచూసిన నీట్ పేపర్ లీక్ కేసులో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారిని ప్రత్యేక బృందాలు విచారిస్తున్నాయి. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి వచ్చిన ఈ ప్రశ్నాపత్రం, అసలు నీట్ ప్రశ్నాపత్రంతో దాదాపు 100 శాతం సరిపోలినట్లు అధికారులు గుర్తించారు.

మే 3న నిర్వహించిన నీట్ పరీక్షకు ముందుగానే ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు దర్యాప్తులో తేలిందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రశ్నాపత్రాన్ని రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఓ ఎంబీబీఎస్ విద్యార్థి ద్వారా ఈ పేపర్ లీక్ జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

మే 1న ఆ విద్యార్థి సికార్‌లోని తన స్నేహితుడితో ఈ ప్రశ్నాపత్రాన్ని పంచుకున్నట్లు సమాచారం. అనంతరం కోచింగ్ సెంటర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వరకు ఈ పేపర్ చేరినట్లు అధికారులు తెలిపారు.

నీట్ పరీక్షలో వచ్చిన అసలు ప్రశ్నాపత్రంలోని సుమారు 140 ప్రశ్నలు ఈ 'గెస్ పేపర్'లో ఉన్న ప్రశ్నలతో పూర్తిగా సరిపోలినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది.

ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త పరీక్ష తేదీలను త్వరలో ప్రకటిస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# కేంద్రానిదే బాధ్యత

- పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మే 3న నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేశారని గుర్తు చేశారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), కేంద్ర విద్యాశాఖ, అలాగే

12లో

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత





రెండో విడతపై 21న కేబినెట్‌లో ఖరారు చేస్తాం




- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ
- పేదల నివాస ప్రాంతాలకే సమీపంలో ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు: పొంగులేటి
- ఈ నెలాఖరులోపు అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు
- 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇళ్ల నిర్మాణానికి ఆదేశాలు
- హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. మంగళవారం గృహనిర్మాణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈ నెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అవసరమైన స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్

04లో

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి



- బ్రిటిష్ హయాంలో నరకకూపాలుగా జైళ్లు
- తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
- చంచల్‌గూడలో మ్యూజియం, 'ఫీల్ ది జైల్' ప్రారంభంలో గవర్నర్

హైదరాబాద్, నేటిధాత్రి:
స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

12లో

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జేసీడీ ప్రభాకర్

## డిప్యూటీ స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన

12లో



# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం



●సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
●ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
●అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
●లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
●కలెక్టర్లతో వీడియో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. కొనుగోళ్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు.
మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల సమయంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న సీఎం, గన్ని సంచులు, హమాలీలు, లారీల కొరత లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఒప్పందం ప్రకారం సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు హెచ్చరించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చూడాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు.

**గోదాముల సమస్యకు తాత్కాలిక ఏర్పాట్లు**

కొన్ని ప్రాంతాల్లో గోదాముల కొరత ఉందని సమాచారం వస్తోందని పేర్కొన్న సీఎం, అవసరమైతే రైతు బజార్లు, ఫంక్షన్ హాళ్లను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు. అక్కడి నుంచి దశలవారీగా గోదాములకు ధాన్యాన్ని తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు తెలిపారు.

**మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తం**

మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో అధికారులు ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట పోలీసు సహకారం తీసుకుని కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కొనుగోళ్ల పరిస్థితిపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపాలని చెప్పారు.

**అకాల వర్షాలకు శాశ్వత ప్రణాళిక**

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా శాశ్వత ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. కల్లాల వద్ద ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలను రైతులకు చేరవేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని తెలిపారు. ప్రతి ఐకేపీ కేంద్రం, ప్రతి రైస్ మిల్లుకు బాధ్యతాయుత అధికారులను నియమించి పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు.
ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదులు ఇవ్వాలని, దీంతో తాలు, తరుగు పేరుతో జరిగే అక్రమాలను అరికట్టవచ్చని సీఎం పేర్కొన్నారు. లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ధాన్యం సేకరణలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు.

**రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు : తుమ్మల నాగేశ్వరరావు**

తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కూడా తెలంగాణ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తుండటంతో కొన్నిచోట్ల ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత

●స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ
●పేదల నివాస ప్రాంతాలకే సమీపంలో ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
●ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు: పొంగులేటి
●ఈ నెలాఖరులోపు అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు
●5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇళ్ల నిర్మాణానికి ఆదేశాలు
●హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం




రెండో విడతపై 21న కేబినెట్‌లో ఖరారు చేస్తాం

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని తెలిపారు.
మంగళవారం గృహనిర్మాణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈ నెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అవసరమైన స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.
రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడత నిర్మాణం పూర్తికి చేరుకున్న నేపథ్యంలో రెండో విడతను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.
గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్‌కు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయని మంత్రి విమర్శించారు. జీవనోపాధికి దూరంగా ఉండటంతో అనేక మంది లబ్ధిదారులు ఆ ఇళ్లలో నివసించడానికి ఆసక్తి చూపడం లేదన్నారు.
అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ప్రస్తుతం ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రభుత్వ భూములు, మురికివాడలు, భూదాన్ భూములు, శిథిలావస్థలో ఉన్న పాత కాలనీలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లలో ప్రజలు నివసించేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు మరింత చురుకుగా వ్యవహరించాలని, గతంలో నిర్మించిన జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలను పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యూఎల్‌సీ భూముల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగాయని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకురాగా, సంబంధిత సబ్‌రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీవో, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

# వరంగల్ నగరంలో వరుస చైన్ స్నాచింగ్‌లు

## పెట్రోలింగ్ పెంచాలని ప్రజల డిమాండ్



వరంగల్, నేటిధాత్రి :
వరంగల్ నగరంలో నిన్న ఒకే రోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటనలు నగర ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కాశిబుగ్గ, క్రిస్టియన్ కాలనీ ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలు రాత్రి వేళ భద్రతా పరిస్థితులపై చర్చకు దారితీశాయి. కాశిబుగ్గలోని సొసైటీ కాలనీ రోడ్ నెంబర్-3లో దీపశ్రీ అనే మహిళ ఇంటి బయట పిల్లలకు అన్నం తినిపిస్తుండగా పల్సర్ బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కెళ్లినట్లు సమాచారం.
అదే రోజు క్రిస్టియన్ కాలనీలో అడ్వకేట్ వివేక్ ఇంటి ముందు కూర్చొని ఉండగా, ముగ్గురు యువకులు ఆయన మెడలోని చైన్‌ను అపహరించి పరారైనట్లు స్థానికులు తెలిపారు. రెండు ఘటనలూ ఒకే తరహాలో చోటుచేసుకోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో నగరంలోని కాలనీలు, గల్లీల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ మరింత బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ అమలుపై దృష్టి పెట్టడంతో పాటు అంతర్గత కాలనీల్లో కూడా నిఘా పెంచాలని అభిప్రాయపడుతున్నారు. రాత్రి వేళల్లో డీజే సౌండ్లు, పెళ్లి బరాత్‌లు, యువకుల గుంపులు, అనుమానాస్పద సంచారాలపై మరింత పర్యవేక్షణ అవసరమని కొందరు నివాసితులు చెబుతున్నారు. డయల్-100కు ఫిర్యాదులు చేసినప్పుడు సకాలంలో స్పందన ఉండాలని కూడా కోరుతున్నారు. కొంతమంది బాధితులు, ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని, వివిధ స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో మరింత సమన్వయంతో వ్యవహరించి, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తే నమ్మకం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనాలను కాలనీలు, గల్లీల్లో కూడా వినియోగించి రాత్రి వేళల్లో విస్తృత పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్‌లు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. అదేవిధంగా ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, యువతకు అవగాహన కార్యక్రమాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నగరంలో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేసి ప్రజల్లో నమ్మకం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**గమనిక:**
ఈ కథనంలో పేర్కొన్న అంశాలు బాధితులు, స్థానికులు వెల్లడించిన వివరాలు మరియు అభిప్రాయాల ఆధారంగా సేకరించబడినవి. సంబంధిత అధికారుల స్పందన అందిన వెంటనే ప్రచురించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రజా భద్రత, ప్రజా సమస్యలను ప్రస్తావించే ఉద్దేశంతో ఈ కథనం ప్రచురించబడింది..

# అన్నాడీఎంకేలో లుకలుకలు

●పళనిస్వామి నాయకత్వంపై తిరుగుబాటు
●టీవీకేకు మద్దతు ప్రకటించిన షణ్ముగం వర్గం



చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేలో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. పార్టీ నేత ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంపై తిరుగుబాటు మొదలైంది. తాజాగా పార్టీకి చెందిన సీవీ షణ్ముగం వర్గం కీలక నిర్ణయం తీసుకుని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు ప్రకటించింది.
షణ్ముగం వర్గంలో సుమారు 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. డీఎంకేతో చేతులు కలపాలని అన్నాడీఎంకేలో కొందరు ప్రయత్నించారని, అందుకే పళనిస్వామి వర్గం నుంచి తాము విడిపోయామని మంగళవారం మీడియాతో మాట్లాడుతూ షణ్ముగం తెలిపారు. అలాగే ఎన్డీయే కూటమి నుంచి కూడా బయటకు వచ్చినట్లు ప్రకటించారు.
వరుస ఓటములకు పళనిస్వామే కారణమని విమర్శించిన షణ్ముగం, ఆయన పార్టీ నాయకత్వం నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. గత దశాబ్ద కాలంగా అన్నాడీఎంకే వరుస పరాజయాలు ఎదుర్కొంటోందని, మూడుసార్లు డీఎంకే చేతిలో ఓడిపోయిన పార్టీ ఇటీవల టీవీకే చేతిలో కూడా ఓటమి చవిచూసిందన్నారు.
పార్టీని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తుపై కూలంకషంగా చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. డీఎంకేకు వ్యతిరేకంగానే అన్నాడీఎంకే పార్టీ ఏర్పడిందని, 53 ఏళ్లుగా అదే సిద్ధాంతంతో రాజకీయాలు కొనసాగాయని గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో డీఎంకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పార్టీ మెజారిటీ సభ్యులు వ్యతిరేకించారని చెప్పారు. డీఎంకేతో పొత్తు పెట్టుకోవడం అంటే అన్నాడీఎంకే తన సొంత ఉనికిని కోల్పోవడమే అవుతుందని షణ్ముగం పేర్కొన్నారు. ప్రస్తుతం తమ లక్ష్యం పొత్తులు కాదని, పార్టీని బలోపేతం చేయడమేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీవీకేకు మద్దతు ఇవ్వాలని తాము నిర్ణయించుకున్నట్లు తెలిపారు.
సొంత పార్టీని చీల్చే ఉద్దేశం తమకు లేదని షణ్ముగం వివరణ ఇచ్చారు. ఇది పార్టీ కీలక నాయకత్వంపై జరుగుతున్న పోరాటమని, ముఖ్యంగా విజయ్, టీవీకేతో పొత్తుకు గతంలో వ్యతిరేకంగా మాట్లాడిన పళనిస్వామి వైఖరికి నిరసనగానే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు।

# బాధలో భరోసా..తెల్లదుస్తుల్లో సేవా దేవతలు..

## రోగుల ప్రాణాలను కాపాడుతూ సేవభావంతో ముందుకు సాగుతున్న నర్సులు




పరకాల,నేటిధాత్రి
అనారోగ్యంతో ఆసుపత్రికి చేరిన ప్రతి రోగికి ముందుగా కనిపించే ఆత్మీయ ముఖం నర్సులదే.బాధలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం,రాత్రింబవళ్లు సేవలందించడం,అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వంటి బాధ్యతలను నర్సులు నిబద్ధతతో నిర్వహిస్తున్నారు.వైద్య రంగంలో డాక్టర్లతో సమానంగా నర్సుల పాత్ర కూడా అత్యంత కీలకమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.ప్రతి సంవత్సరం మే 12న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ నర్సింగ్ సేవలను స్మరించుకుంటారు.ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న నర్సులు రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వైద్యుల సూచనల మేరకు చికిత్స అందిస్తున్నారు.మందులు ఇవ్వడం,ఇంజెక్షన్లు చేయడం, పరీక్షల కోసం రోగులను సిద్ధం చేయడం,అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించడం వంటి అనేక బాధ్యతలను నిర్వహిస్తున్నారు.చిన్నారుల వార్డుల నుంచి ఐసీయూ వరకు ప్రతి విభాగంలోనూ నర్సుల సేవలు కీలకంగా మారాయి.కరోనా మహమ్మారి సమయంలో నర్సులు చేసిన సేవలను సమాజం ఇప్పటికీ గుర్తుచేసుకుంటోంది.కుటుంబాలకు దూరంగా ఉంటూ కరోనా బాధితులకు సేవలందించిన నర్సులు నిజమైన యోధులుగా నిలిచారు.ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ విధులను వదలకుండా పని చేసి ఎన్నో కుటుంబాలకు ధైర్యం ఇచ్చారు.ఆ సమయంలో అనేక మంది నర్సులు తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి సేవలందించారని వైద్యాధికారులు గుర్తు చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీల సంరక్షణ,చిన్నారుల టీకాలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.మహిళలు, వృద్ధులు,చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో నర్సింగ్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు.నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదని,అది మానవతా సేవకు ప్రతీక అని పలువురు వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు.రోగి బాధను అర్థం చేసుకుని సేవ చేయగలిగే మనసు ఉన్నవారే మంచి నర్సులుగా నిలుస్తారని పేర్కొన్నారు.ఒత్తిడి, సమయాభావం,సిబ్బంది కొరత వంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ నర్సులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.రోగి కోలుకుని చిరునవ్వుతో ఇంటికి వెళ్లడమే మాకు నిజమైన సంతోషం అని పలువురు నర్సులు పేర్కొన్నారు.సేవా భావం,సహనం,మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్న నర్సులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**నర్సుల సేవలు వైద్య రంగానికి వెన్నెముక**

అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నర్సుల సేవలు ఎంతో కీలకమని డాక్టర్ రోహిత్ సాదు అన్నారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన నర్సింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల సంరక్షణలో నర్సులు చూపుతున్న సేవాభావం అభినందనీయమన్నారు.పగలు,రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ రోగులకు ధైర్యం చెప్పడం,చికిత్సలో భాగస్వామ్యం కావడం నర్సుల గొప్పతనమని పేర్కొన్నారు.ఆసుపత్రుల్లో వైద్యుల తర్వాత అత్యంత బాధ్యతాయుతమైన పాత్రను నర్సులే నిర్వహిస్తున్నారని తెలిపారు.కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు సేవలందించారని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడంలోనూ నర్సుల పాత్ర కీలకమని అన్నారు.రోగి కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లడమే నర్సులకు నిజమైన సంతోషమని తెలిపారు.సేవాభావం,సహనం,మానవత్వంతో పనిచేస్తున్న ప్రతి నర్సుకు సమాజం రుణపడి ఉంటుందని డాక్టర్ రోహిత్ సాదు కొనియాడారు.




డాక్టర్ రోహిత్ సాదు

# హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా అభిషేకం, ప్రత్యేక పూజలు



కాశీబుగ్గ నేటిధాత్రి :
వరంగల్ నగరంలోని కాశీబుగ్గ 19వ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీ రోడ్ నెంబర్-2లో హనుమాన్ జయంతి సందర్భంగా కోతి విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్, కాశీబుగ్గ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుళ్ళపెల్లి రాజకుమార్, గోరంట్ల మనోహర్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మార్త ఆంజనేయులు, వేముల నాగరాజు, క్యాతం రంజిత్, బాల మోహన్, కంచ సంపత్, రంగు శ్రీధర్, వెల్దండి లక్ష్మణ్, గణిపాక సుధాకర్, బొప్పరాతి నగేష్, పోతన లక్ష్మీనరసయ్య, క్యాతం రవీందర్, క్యాతం రాజు, వెలిశాల రమేష్, చిలువేరు పవన్ హాజరయ్యారు.
ఇక లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం అధ్యక్షులు వంగరి రాంప్రసాద్‌తో పాటు పసునూటి శ్రీకాంత్, గాజుల రాజేష్, ఆడెపు సదానందం, కలివేలు శేషు, రామ యాదగిరి, గుండా రవి, పల్లకొండ హరి, పెండ్యాల సోను, కుసుమ సారంగపాణి, చిలగాని రాజు, కాశీబుగ్గ ప్రాంత ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.
హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగింది.

# పకృతి విపత్తుల్లో ఇల్లు దెబ్బతిన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు... సాయద్ ఇక్బాల్ హుస్సేన్...**



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ బొడ్రాయి సమీపంలో ఇటీవల వీచిన ఈదురుగాలులు మరియు భారీ వర్షాల కారణంగా షేక్ హైమద్ ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమై తీవ్ర నష్టం జరిగింది ఈ విషయం తెలుసుకున్న కరకగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రదేశానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించే అనంతరం వారికి 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బాధ్యత కుటుంబానికి ధైర్యం చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తరఫున అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలను నిరుత్సాహపర్చిన మోడీ ప్రసంగం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ బహిరంగ సభలో చేసిన ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశలను నీరుగార్చడమే కాకుండా నిరుత్సాహపర్చింది. నీతి సూత్రాలు వల్లించి ఊకదంపుడుగా ఉపన్యాసం చేశారు. అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నాడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదు? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అడ్డుకుంటున్నారు? రాష్ట్రానికి ఆర్థికంగా రావాల్సిన నిధులు ఎందుకు తగ్గుతున్నాయి? అనే విషయాలకు సమాధానం చెప్పలేదు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మాతో జట్టుకట్టండని, తమకు అనుకూలంగా వ్యవహరించాలని, ముఖ్యమంత్రికి పరోక్షంగా మోడీ సంకేతమివ్వడం రాజ్యాంగ విరుద్ధం. పెట్రోల్ వాడకాన్ని నియంత్రించాలని, ప్రజారవాణాలోను, మెట్రోరైల్‌లో వెళ్ళాలని, బంగారం కొనొద్దని, విదేశీ పర్యటనలు చేయొద్దని, నిత్యావసర సరుకుల ధరలు పెరగబోతున్నాయని సంకేతాన్ని ఇచ్చారు. కానీ ధరలు పెరగడానికి ప్రధానకారణమైన యుద్ధాన్ని ఆపకుండా, అమెరికా అధ్యక్షుడి ముందు మోకరిల్లే వైఖరిని ప్రభుత్వం అనుసరిస్తోంది. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి విద్యుత్తును ప్రైవేటుపరం చేసే విధానాలు అమలు చేస్తున్నది. మోడీ ఉపన్యాసంలో తెలంగాణ రాష్ట్ర సమస్యల ప్రస్తావన లేకుండా రాష్ట్రంలో అధికారంలోకి ఎలా రావాలనే అంశం మీదనే కేంద్రీకరణ కనిపిస్తున్నది. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి ఈ తెలంగాణ గడ్డ, అదే పోరాట స్ఫూర్తితోనే బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజానీకానికి సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది. అని వారు అన్నారు

# నిత్య జీవితంలో యోగా, ధ్యానం భాగం కావాలి



**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా, మెడిటేషన్ కార్యక్రమం**

**పరకాల, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యోగా మరియు మెడిటేషన్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఆయుష్ మిషన్‌కు చెందిన యోగ గురువు బోగా రఘుపతి హాజరై విద్యార్థులు,అధ్యాపకులతో కలిసి యోగాసనాలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోగా రఘుపతి మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరమని,ఆరోగ్యవంతమైన జీవితానికి యోగాసనాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా



శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పంతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ ఉండదని అన్నారు. యోగా,ధ్యానం ద్వారా మానసిక ఉల్లాసం,ఏకాగ్రత,స్థైర్యం పెరుగుతాయని తెలిపారు. విద్యతో పాటు వారంలో రెండు రోజులు కళాశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్,డాక్టర్ జి. పావని, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి. రాజేశ్వర్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావు,బి. మహేంద్రరావు,డాక్టర్ ఆదెపు రమేష్,డాక్టర్ కే. జగదీష్ బాబు,ఎం. సమ్మయ్య,ఆర్. ఈశ్వరయ్య,ఎస్. రాజశ్రీ,డాక్టర్ డి. సంజయ్ కుమార్,పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆఫీస్ సిబ్బంది వంశీ, కృష్ణ కూడా హాజరయ్యారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో మాజీ ఎంపీడీఓ ప్రత్యేక పూజలు



**పరకాల, నేటిధాత్రి:** హనుమత్ జయంతి సందర్భంగా పరకాల మాజీ ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు కుటుంబ సమేతంగా మండలంలోని మల్లక్కపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయంలో హనుమత్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ ఎంపీడీఓ ప్రత్యేకంగా పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఈఓ వెంకటయ్య మరియు ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాధ చార్యులు వేదమంత్రాల నడుమ మహాదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లక్కపేట సర్పంచ్ దొమ్మటి కవిత మధు,పంచాయతీ కార్యదర్శి సుమలత,కారోబార్ అనందరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పరకాల, నేటిధాత్రి:** మండలంలోని మల్లక్కపేట గ్రామ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. దేవాలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా భజనలు, నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. మధ్యాహ్నం 1 గంట నుండి మాల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులతో,108 వడపేర్లతో ప్రత్యేక అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథ చార్యులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ లు .. క్షుణ్ణంగా తనిఖీలు.

**సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ ఐపీఎస్**



**సూర్యాపేట, నేటిధాత్రి:** పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి నరసింహ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి వాహనాల తనిఖీలను,చెక్ పోస్ట్ రికార్డులను పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ సిబ్బంది స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచామన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియ్యం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచి రాత్రిం బవళ్ళు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం సంతలో కొనుగోలు చేసిన పశువుల రవాణా చేస్తే సంత అధికారులు, పశువుల వైద్యుల అనుమతి పత్రాలు వెంట తీసుకువెళ్ళాలి అన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది, జాతీయ రహదారుల సిబ్బంది ఉన్నారు.

# అర్ధరాత్రి అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ.



**తాండూరు, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణాను అరికట్టడంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మంచిర్యాల జోన్ తాండూర్ రేపల్లెవాడ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాల తనిఖీలను పర్యవేక్షించారు. చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించిన డీసీపీ, విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అక్రమ పశువుల రవాణాపై పటిష్ట నిఘా కొనసాగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా జరిగే రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, అనుమానాస్పద రవాణా గమనించినట్లయితే స్థానిక పోలీసులకు లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని,భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. డీసీపీ వెంట తాండూర్ సీఐ దేవయ్య,బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, తాండూర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో!



**రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూపులు**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామం నుండి పరకాల కలిపే రహదారి నిర్మాణానికి మాత్రం మోక్షం లభించడం లేదు గత ఏండ్లు గా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టా లని స్థానిక ప్రజాప్రతినిధులకు కోరిన ఈ రహదారి మాత్రం మోక్షం కలుగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకం వేసి రోడ్డుకు కంకర పోసి విడిచిపెట్టడం ద్వారా గ్రామ రైతులు పంట పొలాలకు వెళ్లే



సమయంలో రోడ్డు గుంతలు గుంతలుగా మారి కంకర తేలి అటువైపు వాహనాలు వెళ్లా లంటే ప్రజలు భయ పడుతు న్నారు రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా వాహన దారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేస్తే పరకాల దారి ప్రజలకు దూరభారం తగ్గు తుంది కాబట్టి గ్రామంలో ప్రజలు ఇప్పుడు ప్రభుత్వం ఈ రహదారిపై దృష్టిపెట్టి రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# పదిలో ఫెయిలైన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు ప్రారంభం




- నరేంద్రనగర్‌లో క్యాంపును ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద..
- జూన్ 3 వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ప్రత్యేక బోధన..

**వరంగల్, నేటిధాత్రి:** పదో తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం జిల్లాలో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జీహెచ్ఎస్ నరేంద్రనగర్ పాఠశాలలో క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదిలో ఫెయిల్ అవడం జీవితంలో ఓటమి కాదని, మరింత బలంగా ముందుకు సాగేందుకు ఒక అవకాశమని పేర్కొన్నారు. విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో తిరిగి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో చదువులోని లోపాలను సరిదిద్దుకోవాలని, మానసిక స్థైర్యం పెంపొందించేందుకు కౌన్సెలింగ్, సబ్జెక్టు వారీగా రెమిడీయల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భయాలను తొలగించి చదువుపై ఆసక్తి పెంచేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా క్యాంపులకు పంపించాలని కోరారు. డీఈఓ రంగయ్యానాయుడు మాట్లాడుతూ.. మోడల్ పరీక్షలు, డౌట్ క్లారిఫికేషన్ సెషన్లు నిర్వహిస్తామని, విద్యార్థులందరూ పాస్ అయ్యేలా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. జీహెచ్ఎస్ నరేంద్రనగర్‌తో పాటు జెడ్పీహెచ్ఎస్ (బాలికలు) నర్సంపేటలో క్యాంపులు ఏర్పాటు చేశారు. తొలిరోజు గీసుగొండ, రాయపర్తి, వర్ధన్నపేట, సంగెం, వరంగల్, ఖిలా వరంగల్ మండలాల నుంచి 70 మంది విద్యార్థులు నరేంద్రనగర్ క్యాంపునకు హాజరయ్యారు. ఈ క్యాంపులు మే 12 నుంచి జూన్ 3 వరకు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ, డీడబ్ల్యూఓ రాజమణి, డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "యువ దేశం భారతదేశం టీజీసీహెచ్ఈ చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి




**కేయూక్యాంపస్, నేటిధాత్రి:** యువ దేశం భారతదేశం" అని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం కాంపిటేటివ్ కోచింగ్ సెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల రెండవ రోజు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో పోటీ అనివార్యమైందని, ఒక్కో ఉద్యోగానికి వందలాది మంది పోటీ పడుతున్నారని తెలిపారు. సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, విశ్లేషణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు వంటి సాఫ్ట్ స్కిల్స్ కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేవు అని నిరుత్సాహపడకుండా, ప్రతి రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి, ఆ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విమానయాన రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ విద్యార్థులకు మంచి మేధస్సు, సామర్థ్యం ఉన్నాయని, తమ శక్తి, యుక్తులను పోటీ



పరీక్షలపై కేంద్రీకరించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం కేంద్ర గ్రంథాలయ పనివేళలను పెంచడంతో పాటు, అవసరమైన వనరులు, నిధులను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు విశ్వవిద్యాలయం సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా నిర్దేశించుకోవాలని, కోర్సు పూర్తయ్యేలోపే ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. కాంపిటేటివ్ కోచింగ్ సెల్ సంచాలకులు డాక్టర్ టి. నాగయ్య మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల ద్వారా గతంలో అనేక మంది విద్యార్థులు పోలీసు నియామకాలలో ఎంపికయ్యారని తెలిపారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో నిపుణులచే పేపర్–×, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయించిన ముగ్గురు వ్యక్తుల బైండోవర్.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల, మండల కేంద్రం లో గతం లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా విక్రయించిన ముగ్గురు వ్యక్తులను మంగళవారం చిట్యాల తహసీల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వసంత రావు ముందు బైండోవర్ చేసినట్లు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. చిట్యాల గ్రామానికి చెందిన గుర్రపు కాలమ్మ, మొహమ్మద్ ఫాతిమా, మరియు ఉయ్యాల రమేష్ అనే వ్యక్తులు గతం లో గుడుంబా విక్రయించారు. వారిని తహసీల్దార్ ముందు హాజరుపరచగా, వారు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేందుకు ఇంకో సారి పట్టుపడితే రూ. 50,000 లేదా 6 నెలల జైలు శిక్ష తో బైండోవర్ చేస్తూ తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు.?ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, మండలంలో గుడుంబా తయారీ చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే గుడుంబా రహిత మండలంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**మంచిర్యాల, నేటిధాత్రి:** రాష్ట్రంలోని రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్,ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ధనసరి అనసూయ (సీతక్క),తుమ్మల నాగేశ్వర్ రావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సజావుగా నిర్వహించాలని తెలిపారు.కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్లు,క్లీనింగ్ మెషీన్లు,ఇతర అవసరమైన పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హమాలీల సమస్యలు రాష్ట్రంలో ఎక్కడ తలెత్తకుండా గుత్తేదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని,నిర్లక్ష్యం వహించిన పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు.జిల్లాలలో లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేయాలని, సమస్యలు ఉన్న కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లుల వద్ద గ్రామ స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాహొహొచర్యలు తీసుకోవాలని తెలిపారు.గోదాములు అందుబాటులో లేని ప్రాంతాలలో తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు,రైతు బజార్లు వంటి ప్రదేశాల్లో ధాన్యాన్ని నిల్వ ఉంచే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.లారీలు అందుబాటులో లేని చోట ట్రాక్టర్లు,ఇతర రవాణా వాహనాలను వినియోగించి ధాన్యం రవాణా చేయాలని తెలిపారు.వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల వార్తలు వెలువడిన సందర్భంలో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ల పేరుతో వెంటనే రిజాయిండర్లు విడుదల చేయాలని సూచించారు.వరిధాన్యం కొనుగోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే జరగాలని,నేరుగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్టవద్దని మిల్లర్లకు వివరించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ వ్యవస్థ,రసీదు విధానం ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం అమలు చేయాలని తెలిపారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి.....

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,జిల్లా పౌర సరఫరా అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా సహకార అధికారి సత్యనారాయణ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ నివేదికలు పంపించాలని,క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన ప్రకారంగా గోదాములు,రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని,ప్రభుత్వ నిర్దేశిత విధానాలను అవలంబించాలని తెలిపారు.లారీలు,హమాలీ కొరత లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల,నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రక్రియను డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్,మండల తహసిల్దార్ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు.గ్రామస్థాయిలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అంతర్గత రహదారులు,మురుగు కాలువలు,నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనులకు పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జూన్ 2వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.గ్రామపంచాయతీలో పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు.వేసవి తీవ్ర ఉష్ణోగ్రత దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు త్రాగునీరు,నీడ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.అనంతరం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వేదాల శ్రీనివాస్,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,సర్పంచ్ మల్లమ్మ,వార్డ్ సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షునికి స్వాగతం



పలికిన మున్సిపల్ చైర్మన్ సునీల్

**పరకాల, నేటిధాత్రి:** టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పరకాల నాయకులు ఘన స్వాగతం పలికారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఒగ్లాపూర్ చౌరస్తాలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించి టిపిసిసి అధ్యక్షులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యాడా శ్రీనివాస్,బండి శ్రీధర్,గూడెల్లి సదన్న,అల్లె దశరథం,సుదమల్ల రమేష్,పొరండ్ల మౌనిక-వేణు,పసుల లావణ్య రమేష్,బొచ్చు సుభద్ర సాల్మన్,ఎన్ఎస్‌యూఐ స్టేట్ కోఆర్డినేటర్ మార్క అభినవ్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవ రెడ్డి,మార్క రఘుపతి గౌడ్,లడే శ్రీకాంత్,మునిగంటి విష్ణువర్ధన్,ఎండీ ఆలీ, ఐలిపెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండల కేంద్రానికి చాపర్తి లచ్చమ్మ అనే నిరుపేద మహిళ మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించింది. కొన్నేళ్ల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో మృతురాలి కొడుకు మరణించగా భర్త కూడా వృద్ధాప్యంలో ఉన్న వారి దయనీయ స్థితిని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ.5 వేలు సాయం పంపగా, అట్టి నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక రజక సంఘం పెద్దలు చాపర్తి శ్రీను, సాంబయ్య, అనిల్, రాజమౌళి, వరుణ్,సింగారపు రాజు, చాపర్తి రాజగోపాల్, నవీన్, రాకేశ్, మరియు సూరిపల్లి మాజీ సర్పంచ్ గాదె భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి



▶▶బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్... ▶▶న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్న బీఆర్ఎస్ నేతలు...

**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** పోక్సో కేసులో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన కేసులో ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడంపై సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సిటిజన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలతో కేసు నమోదు అయి మూడు రోజులు గడిచినా పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం తిరుగుతున్నప్పటికీ కేసును పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.రాజకీయ ప్రభావంతో బాధిత కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేస్తున్నారని, వారికి తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, చెందిప్ప సర్పంచ్ మల్లికార్జున్, కౌన్సిలర్లు ఉషా కిరణ్ విజయ్ కుమార్, బానూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, వడ్డే మహేష్, మాజీ సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బుల్కాపూర్ మాజీ వార్డ్ సభ్యులు మల్లారెడ్డి, జులకంటి మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు

మండల అధ్యక్షులు

విశ్వంభర్ రెడ్డి పిలుపు



**జైపూర్, నేటిధాత్రి:** మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పార్టీ మండల అధ్యక్షులు చల్ల విశ్వంభర్ రెడ్డి తెలిపారు.మండల కమిటీతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కొత్తగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.పార్టీ పట్ల నిబద్ధత కలిగి, కమిటీల్లో పనిచేయడానికి ఆసక్తి ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మే 13వ తేదీ బుధవారం నాడు తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.?జైపూర్ మండల కేంద్రంలోని సాగర్ రావు హోటల్ వద్ద ఉదయం 10 గంటల నుండి ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు.దరఖాస్తు చేసుకున్న వారిని పరిశీలించి గ్రామ కమిటీ అధ్యక్షులు,కార్యదర్శులుగా నియమించనున్నట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు వచ్చి నిర్ణీత సమయంలోగా దరఖాస్తులు అందజేయాలని విశ్వంభర్ రెడ్డి కోరారు.

# బంగారం కొనొద్దు.. భోజనం మానేయండన్న చరిత్ర కాంగ్రెస్‌దే..

మోదీ వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు ...ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** బంగారం కొనొద్దని, భోజనం మానేయాలని చెప్పిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్సీ అంజిరెడ్డి విమర్శించారు. మంగళవారంరామచంద్రపురంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తప్పుగా ప్రచారం చేస్తూ వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు.దేశంలో ఆహార కొరత నెలకొన్న సమయంలో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దక్షిణ భారతీయులు అన్నం, ఉత్తర భారతీయులు చపాతీలు తగ్గించాలని, వేడుకలకు దూరంగా ఉండాలని సూచించారని గుర్తు చేశారు. లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలో దేశ క్షేమం కోసం వారానికి ఒక పూట భోజనం మానేయాలని, ప్రతి సోమవారం ఉపవాసం ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారని తెలిపారు.ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో 1967లో దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రజలు బంగారం కొనుగోలు చేయకుండా ఆంక్షలు విధించారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో కూడా ఆర్థిక క్రమశిక్షణ పేరుతో సబ్సిడీలను తగ్గించాలని సూచించలేదా అని ప్రశ్నించారు.నెహ్రూ ఆహారం తగ్గించమంటే దేశభక్తి అయినప్పుడు.. మోదీ పర్యావరణ పరిరక్షణ కోసం సోలార్ విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించమంటే తప్పేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు త్యాగాల పేరుతో కష్టాలు మిగిలాయని, ప్రస్తుతం మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలతో సుస్థిర భవిష్యత్తును నిర్మిస్తోందన్నారు.విలాసాలను తగ్గించి మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాల వంటి ప్రజా రవాణాను ప్రోత్సహించడం ఆర్థిక క్రమశిక్షణేనని, ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదన్నారు. రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినా భారత్‌లో సామాన్యుడిపై భారం పడకుండా మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక మాంద్యం మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలబెట్టడం మోదీ ప్రభుత్వ విజయానికినిదర్శనమన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో మోదీపై కాంగ్రెస్ నాయకులు బురదజల్లడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని అంజిరెడ్డి విమర్శించారు.

# రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల, నేటిధాత్రి:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.మంగళవారం జైపూర్ మండలం ఇందారంలోని జయలక్ష్మి రైస్ మిల్లు,మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు.ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు,నీడ,తూకం యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ వడ దెబ్బ గురి ఆయన బీ ఆర్ ఎస్ నేతను



పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి, నేటిధాత్రి:** పెద్దమందడి మండలం జంగమాయపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నేత ఉందేకోటి నాగేంద్రం వడదెబ్బకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాగేంద్రంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితినీ డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు.ఎండలు ఎక్కువగా ఉండడం జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు మాజీమంత్రి .నిరంజన్ రెడ్డి వెంట మీడియా ఇంచార్జి నందిమల్లఅశోక్ తదితరులు ఉన్నారు

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి



▶▶బండి సంజయ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి వెంటనే భర్తరాఫ్ చేయాలి.... ▶▶బాధిత మైనర్ బాలికకు వెంటనే న్యాయం చేయాలి.... ▶▶గుండాల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్.....

**గుండాల,నేటిధాత్రి:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి సాయి భగీరథ మీద మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సరైనది అని గుండాల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తెల్లం భాస్కర్, రైతు సమన్య సమితి మాజీ అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి అన్నారు. కేసు నమోదు రోజులు గడుస్తున్న భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తూ,బండిని కాపాడే ప్రయత్నం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తున్నామన్నారు. గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అధికార ప్రతినిధి టి రాము, మండల నాయకులు గడ్డం వీరన్న, గొగ్గల రాంబాబు, లింగాగూడెం ఉప సర్పంచ్ శోభన్, కుంజ సుధాకర్, జాడి శ్రీను, గంగాధరి నాగరాజు, జాడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములను నిల్వ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డు గోదామును జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, ఉపతహసిల్దార్ సనత్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీల నుండి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండలం ఆస్నాద్, ఒత్కులపల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కోటపల్లి మండలం దేవులవాడ, లక్ష్మీపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలుహొపాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటిధాత్రి 9 NETI DHATHRI



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**


"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

### ఓ పాఠకురాలు

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..

## సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూళీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!





ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# ఖర్చులు తగ్గింపు

## మోదీ నుంచే మొదలవ్వాలి!



**మోదీ సూచన**

- ఇంధన వినియోగం 10% తగ్గించండి
- బంగారం కొనుగోళ్లు తగ్గించండి
- వంటనూనెల వినియోగం తగ్గించండి
- ఎరువుల దిగుమతులు 50% తగ్గించండి
- అనవసర విదేశీ పర్యటనలు మానండి

డెస్క్, నేటిధాత్రి:
మంచో చెడో... ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా దీనిపై పైనుంచి కింది వరకు చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అదేంటంటే... ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు తగ్గించాలి.. ఇంధన వినియోగాన్ని తగ్గించి వాహనాలను పరిమితంగా వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే అసలు ప్రశ్న ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ముందుగా ప్రభుత్వ ఖర్చుల జాబితాను సమీక్షించి తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రధాని నుంచి ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే ప్రారంభమైతే మంచిది. ముఖ్యంగా రాజకీయ నాయకుల నుంచే తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం నుంచి బయటపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ముందుగా రాజకీయ నాయకుల జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేల కోట్ల రూపాయల జీతభత్యాలు, విమాన ఖర్చులు, విలాసవంతమైన కార్లు, కాన్వాయ్‌లపై వెచ్చిస్తున్న వ్యయాలను తగ్గించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50 శాతం తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని అంచనా. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 4.3 లక్షల కోట్లకు సమానం. ఇది మంచి ఆలోచనే అయినప్పటికీ, ముందుగా తగ్గించుకోవాల్సింది రాజకీయ దుబారా ఖర్చులేనని చాలామంది అభిప్రాయపడుతున్నారు.




ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. దేశ జీడీపీ బలోపేతం అవుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. రాజకీయ నాయకుల జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్లు, అనవసర విదేశీ పర్యటనలు, ఉచిత పథకాలపై భారీ వ్యయాలను నియంత్రించాల్సిన అవసరం ఉందని చర్చ సాగుతోంది. ముందుగా ప్రధాని మోదీ టూర్లు తగ్గాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. సీఎంల ప్రమాణ స్వీకారాలకు ఇతర సీఎంలను, కేంద్ర మంత్రులను పిలవడం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఎంత భారం పడుతోందో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని విమర్శకులు అంటున్నారు.

అట్టహాసపు ప్రమాణ స్వీకార కార్యక్రమాల ఖర్చును దేశ ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకులు హెలికాప్టర్లలో వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం వంటి వ్యవహారాలపై కూడా ప్రశ్నలు వస్తున్నాయి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజానాలను ఖాళీ చేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయాలైనా తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.
దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పాలంటే విదేశీ మారక ద్రవ్య నిల్వలే ప్రధాన ప్రమాణం. ఒక దేశం ఎంత సురక్షితమైనది, ఎంత ఆర్థికంగా బలమైనది అనేది ఫారెక్స్ రిజర్వుల ద్వారా అంచనా వేస్తారు. ఇవి తగ్గకుండా ఉండాలంటే దిగుమతులను నియంత్రించాలి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి. రైతులు పండిస్తున్న ధాన్యం కొనుగోళ్లు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, దేశీయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా కూడా భారీగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.
మోదీ ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకోవచ్చు. అయితే ఈ హెచ్చరిక ముందుగా రాజకీయ నాయకులకు వర్తించాలి. వారు తమ ఇళ్ల నుంచే సంస్కరణలు ప్రారంభించాలి. ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కూడా కారణం ఉంది. భారతీయులు ప్రతి ఏడాది సగటున 700 నుంచి 900 టన్నుల బంగారం కొనుగోలు చేస్తున్నారని అంచనా. దీని విలువ సుమారు రూ. 13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే 2025-26లో బంగారం దిగుమతులు దాదాపు 24 శాతం పెరిగాయి.

భారతీయులు కొనుగోలు చేసే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి అవుతోంది. దీనివల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతోంది. కాబట్టి ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు తగ్గిస్తే విదేశీ మారక నిల్వలపై భారం తగ్గే అవకాశం ఉంది.




ముఖ్యంగా ఉన్నత వర్గాల కొనుగోళ్లే అధికంగా ఉన్నాయని గుర్తించాలి. బంగారం దిగుమతులపై నియంత్రణలు విధిస్తే దేశీయంగా ఇళ్లల్లో నిల్వగా ఉన్న బంగారాన్ని కూడా ఆర్థిక వనరుగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇక భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు సామాన్య ప్రజలు తమ కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారంలా మారుతుందని ఆశించారు. కానీ పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్పత్తి పెరిగింది, ధాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు మాత్రం అమాంతం పెరిగిపోయాయి. విద్య, వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షగా మారాయి.ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, సామాన్య ప్రజల జీవితాల్లో మాత్రం పెద్ద మార్పు కనిపించడం

## మోదీ ఉపయోగించే విమానం అమ్మేయాలి

- అప్పుడే ఖర్చులు తగ్గించుకోవడం సాధ్యం
- స్వామి అవిముక్తేశ్వరానంద సంచలన వ్యాఖ్యలు

లక్నో, నేటిధాత్రి:
పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని పొదుపు సూచనలు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ పర్యటన సమయంలో ఆయన బహిరంగ సభలో పాల్గొని కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని, బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు ఆపాలని, డీజిల్, పెట్రోల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడాలని కూడా ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే కరువు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోదీ ఈ సూచనలు చేసినట్లు తెలుస్తోంది.
అయితే ప్రధాని చేసిన ఈ పొదుపు సూచనలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దుబారా ఖర్చులు చేయవద్దని ప్రజలకు చెప్పే ముందు, ప్రధాని వినియోగిస్తున్న సుమారు రూ. 8 వేల కోట్ల విలువైన 'ఎయిర్ ఇండియా వన్' విమానాన్ని అమ్మేయాలని స్వామి అవిముక్తేశ్వరానంద సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ విమానానికి బదులుగా ఇంధనం తక్కువ ఖర్చయ్యే విమానాలను ఉపయోగించాలని ఆయన సూచించారు. "ఖర్చులు తగ్గించుకోవాలని ప్రజలకు చెప్పడం కాదు, ముందుగా ఆ విమానాన్ని అమ్మేయాలి" అని స్వామీజీ విమర్శించారు. యూపీలోని సోన్‌భద్రలో జరిగిన గోవిష్ట యాత్రలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పొదుపు అనేది అధికారంలో ఉన్న వ్యక్తుల నుంచే ప్రారంభం కావాలని, ధర్మం కూడా ఇంటి నుంచే మొదలవ్వాలని అవిముక్తేశ్వరానంద అభిప్రాయపడ్డారు.

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జేసీడీ ప్రభాకర్

### డిప్యూటీ స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే ఎం. రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు.స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికల కోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరుప్పయ్య తెలిపారు. తొలుత స్పీకర్ పదవికి జేసీడీ ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలుకావడంతో ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.
అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన బాధ్యతలు ముగిసినట్లు కరుప్పయ్య వెల్లడించారు. సభా సంప్రదాయం ప్రకారం సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కలిసి స్పీకర్ ప్రభాకర్‌ను స్పీకర్ చైర్ వరకు తీసుకెళ్లి అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జేసీడీ ప్రభాకర్ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక నిర్వహించారు. తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం. రవిశంకర్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

- పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మే 3న నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేశారని గుర్తు చేశారు.
నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), కేంద్ర విద్యాశాఖ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ అంశంపై బీజేపీ ప్రభుత్వం దేశానికి స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. దేశంలోని అనేక అంశాలపై స్పందించే బీజేపీ ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక విషయంలో ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. పాలనలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.
విద్యార్థుల భవిష్యత్తు, సామాన్య కుటుంబాల కష్టాలు కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదని ఆయన ఆరోపించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇప్పించారని తెలిపారు. రాజస్థాన్‌లో జరిగిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## తమిళ సీఎం విజయ్ సంచలన నిర్ణయం

## బడులు, గుడులు, బస్టాండ్ల వద్ద వైన్ షాపుల ఎత్తివేత







చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్‌స్టాండ్లకు 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులను మూసివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను రెండు వారాల్లోగా మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత విజయ్ జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇదే కావడం విశేషం.
ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ ఆధ్వర్యంలో 4,765 మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయి. వీటిలో 276 మద్యం దుకాణాలు ప్రార్థనా స్థలాల సమీపంలో, 186 విద్యాసంస్థల సమీపంలో, 255 బస్ స్టాండ్ల సమీపంలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు.
మద్యం అమ్మకాల ద్వారానే రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. 2025 సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రానికి రూ. 48,000 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.
ఇకపోతే తమిళనాట దళపతి విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల్లో ఆయనకు అభిమానులు ఉన్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఏకంగా 108 స్థానాల్లో విజయం సాధించింది. రెండు రోజుల క్రితం విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అసెంబ్లీకి వెళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.
విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తమిళనాడు సీఎంఓ సోషల్ మీడియా ఖాతాల డీపీలను మార్చారు. ముఖ్యమంత్రి విజయ్ ఫొటోలను డీపీలుగా ఉంచారు. విజయ్ ఫొటోను డీపీగా పెట్టిన గంటల్లోనే సోషల్ మీడియాలో భారీ స్పందన కనిపించింది. తమిళనాడు సీఎంఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు ముందుగా 4 లక్షల ఫాలోవర్స్ ఉండగా, విజయ్ ఫొటో పెట్టిన తర్వాత ఆ సంఖ్య 16 లక్షలకు పెరిగింది. అలాగే ఎక్స్ ఖాతాకు కూడా ముందుగా 4 లక్షల మంది ఫాలోవర్స్ ఉండగా, ప్రస్తుతం 22 లక్షలకు చేరుకుంది. అందుకే ఆయన తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలు జై కొడుతున్నారు.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి



హైదరాబాద్, నేటిధాత్రి:
స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, 'ఫీల్ ది జైల్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.
అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి ముందు జైళ్లలో గడిపిన వారు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారో ఈ మ్యూజియాన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, 'ఫీల్ ది జైల్' కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.
ఈ మ్యూజియంలో కేవలం చారిత్రక వస్తువులే కాకుండా, బ్రిటిష్ పాలనలో ఖైదీలు ఎదుర్కొన్న కఠిన పరిస్థితులను ప్రతిబింబించే అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. శిక్షల పేరుతో ఖైదీల శరీరాన్ని, మనస్తత్వాన్ని, సంస్కారాన్ని విరగ్గొట్టే ప్రయత్నాలు జరిగాయని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను వివరించారు.
మన కోసం మన పూర్వీకులు పడిన కష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని గవర్నర్ ప్రజలకు సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానని, ఎమర్జెన్సీ సమయంలో 21 రోజులు జైలులో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు జీవితం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా తెలుసుకున్నానన్నారు.
గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా
పనిచేసిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, ఆ సమయంలో జైళ్లలో పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఆ సంస్కరణల వల్ల ఖైదీలలో మార్పు వచ్చిందని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలు ఆనాటి జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేశాయని అన్నారు.
ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని, కొన్ని పరిస్థితులు వారిని నిందితులుగా మార్చాయని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ఖైదీలలో పరివర్తన తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు సూచించారు. మరోసారి తప్పు చేయాలనే ఆలోచన రాకుండా వారిలో మార్పు తీసుకురావాలని స్పష్టం చేశారు.
సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉండగా, తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది.
జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడనుంది.
'ఫీల్ ది జైల్' కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలు ఒక రోజు జైలు జీవితాన్ని అనుభవించే అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు నిబంధనల ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, దినచర్య, కఠిన వాతావరణాన్ని అనుభవించవచ్చు. జైలు జీవితం ఎంత కష్టమో ప్రజలకు అర్థమయ్యేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## విదేశీ మారక నిల్వలు పెంచడం ఎలా?

- దిగుమతులు దెబ్బతీస్తుంటే తెలియదా?
- ఎగుమతులను విస్మరించడంతోనే సమస్య

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మన విదేశీ మారక నిల్వలు పెరగాలంటే ఎగుమతులు పెరగాలి. దిగుమతులు తగ్గాలి. ఈ సూత్రాన్ని పాటించాల్సిన పాలకులు దీనిని పట్టించుకోవడం లేదు. పంటల దిగుబడి పెరుగుతున్నా వాటిని ఆదాయ వనరుగా మార్చుకోవడంలో కేంద్రం విఫలం అవుతోంది. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతుంటే విదేశీ పెట్టుబడిదారులు ఆ దేశంలో తాము పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసేసుకుంటారు. సాధారణంగా 7-10 నెలలపాటు ముడి చమురు దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉంటే ఆ దేశ పరపతి బాగున్నట్టుగా అంచనా వేస్తారు.
1991లో మన దేశం వద్ద కేవలం రెండు వారాలకు సరిపడా మాత్రమే విదేశీ మారక ద్రవ్య నిల్వలున్నాయి. అందుకే మన బంగారాన్ని లండన్‌కు పంపి తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆనాటి చంద్రశేఖర్ ప్రభుత్వం బంగారం తాకట్టు పెట్టింది. పీవీ నరసింహారావు ప్రధాని అయ్యాక ఆర్థిక సంస్కరణలు చేపట్టడంతో దేశం దారికి వచ్చింది. తాకట్టు పెట్టిన బంగారాన్ని తిరిగి తెచ్చుకోగలిగాం. దీంతో మళ్లీ మన దేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందంటే ఆ మహానుభావుడి చొరవే కారణం. ఇప్పుడు నరేంద్ర మోదీ కూడా అలాంటి చొరవ లేదా సంస్కరణలకు దిగాలి.మూడీస్, ఎస్ అండ్ పీ, ఫిచ్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఫారెక్స్ రిజర్వ్ ఎక్కువగా ఉన్న దేశాలకు మంచి రేటింగ్ ఇస్తాయి. ఆ రేటింగ్ ఎంత ఎక్కువ ఉంటే అంత తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తాయి. ఒక దేశం విదేశాల నుంచి అప్పు తీసుకోవాలనుకుంటే.. ఆయా దేశాలు సదరు దేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత ఉన్నాయనే విషయాన్నే చూస్తాయి. ఇప్పుడు మన వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు 9 నుంచి 11 నెలలకు సరిపడా ఉన్నప్పటికీ పరిస్థితులు మన చేతుల్లో లేవు.పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. ముడి చమురు ధరల భారంతో పాటు ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అంటే వాటి దిగుమతుల కోసం చేయాల్సిన ఖర్చు మరింతగా పెరిగిపోయి డాలర్ల రిజర్వ్ అనుకున్నదానికంటే వేగంగా కరిగిపోయే ముప్పు ఉంది. దీనికితోడు మనకు వచ్చే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తుంది. అక్కడున్న భారతీయులు మన దేశంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు పంపే డబ్బు కారణంగా విదేశీ మారకం భారీగా పెరిగింది. యుద్ధం దెబ్బకు అతలాకుతలమైన గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవాళ్లు పంపే డబ్బు తగ్గిపోతోంది. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన ఎగుమతులకు, తద్వారా మనకు రావాల్సిన డాలర్లకు కూడా ఆటంకం కలుగుతోంది. ఒకవైపు మనకు రావాల్సిన విదేశీ మారక ద్రవ్యంలో కోత పడుతుండగా, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు కరిగిపోతున్నాయి. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం దేశ జాతీయ రుణం అక్షరాలా రూ. 235.4 లక్షల కోట్లు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే నాటికి మన అప్పు కేవలం రూ. 54.9 లక్షల కోట్లు మాత్రమే. అంటే కేవలం పదేళ్ల కాలంలో దేశం చేసిన అప్పు 4.3 రెట్లు పెరిగింది. ప్రతి భారతీయుడిపై సగటున రూ. 1.66 లక్షల అప్పు ఉన్నది. జీడీపీలో అప్పు నిష్పత్తి 67 శాతం నుంచి 83.9 శాతానికి చేరుకుంది. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని పాలకులు గర్వంగా చెబుతుంటారు. 3.73 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మనం ఆ స్థానంలో ఉన్న మాట నిజమే. కానీ ఇందులో ఒక పెద్ద మాయ ఉంది. ఒక దేశం ఎంత ధనవంతమైనదో చెప్పాల్సింది దాని మొత్తం ఆదాయం కాదు, ఆ దేశ పౌరుడి తలసరి ఆదాయం. దేశ ఆర్థిక శక్తిని తలసరి ఆదాయ పరంగా విశ్లేషిస్తే విస్తుపోయే వాస్తవాలు కనిపిస్తాయి. ఆదాయ పంపిణీలో ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నామని, సంపద కేవలం పైస్థాయిలోనే కేంద్రీకృతమై సామాన్యుడి వరకు ఆశించిన స్థాయిలో చేరటం లేదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
ఒక్క అమెరికన్ సంపాదన మన దేశంలోని 30 మంది పౌరుల మొత్తం ఆదాయంతో సమానం. జనాభా పరంగా మనం పెద్ద దేశం కాబట్టి జీడీపీ పెద్దదిగా కనిపిస్తుంది. కానీ పౌరుడి జీవన ప్రమాణాల విషయానికి వస్తే ఐఎంఎఫ్ లెక్కల ప్రకారం మనం ప్రపంచంలో 136వ స్థానంలో ఉన్నాం. 2014 ఎన్నికల సమయంలో రూపాయి విలువ పడిపోతుంటే అప్పటి పాలక వర్గాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. అప్పట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ. 60. ఇప్పుడు అది రూ. 94 దాటిపోయింది.



పదేళ్లలో రూపాయి విలువ 40 శాతం పైగా కుప్పకూలింది. రూపాయి బలహీనపడటం అంటే మనం విదేశాల నుంచి కొనే పెట్రోల్, డీజిల్, వంట నూనె ధరలు పెరగటం. ఈ భారం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడుతోంది.
దేశానికి వెన్నెముక వంటి యువత ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉంది. ప్రతి ఏటా కోటిన్నర మంది ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తుంటే, ప్రభుత్వం సృష్టిస్తున్న అవకాశాలు కేవలం కొన్ని లక్షలు మాత్రమే. ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని చెప్పి చేపట్టిన నోట్ల రద్దు దేశాన్ని కుదిపేసింది. జీఎస్టీ అమలు "ఒకే దేశం - ఒక పన్ను" అనేది వినటానికి బాగున్నా, దాని సంక్లిష్టమైన స్లాబ్‌లు చిన్న వ్యాపారులకు శాపంగా మారాయి. కోట్లాది చిన్న తరహా పరిశ్రమలు మూతపడ్డాయి. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఆదాయ పంపిణీ గొడవలు నిత్యకృత్యమయ్యాయి.
"అచ్చే దిన్" అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999